క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక



రఘునాథపల్లి: మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన పలువురు పద్మశాలీ కులస్తులు, బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం హనుమకొండలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ అభ్యర్థి కడియం కావ్యల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కడియం కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో కావ్యను భారీ మెజార్టీతో గెలిపిస్తామని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లోనె రవి, రంగోజు ఈశ్వరయ్య, కేమిడి రాజు, పురుషోత్తం, రాపోలు ఈశ్వరయ్య పాల్గొన్నారు.

నమిలిగొండ గ్రామస్తులు..

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని నమిలిగొండ గ్రామానికి చెందిన దాదాపు 50 మంది బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీల నుంచి ఎంపీటీసీ పురమాని రజాక్‌యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కావ్య సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి పనులను నోడల్ అధికారి గోవనకదస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల కోసం మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీటి సమస్య నివారణకు మొదటి విడత రూ. 88 వేలు మంజూరయ్యాయని తెలిపారు. పాఠశాల పునఃప్రారంభం వరకు పనులను పూర్తి చేయిస్తామన్నారు. ఎంపీటీసీ ఉమసమ్మయ్య, హెచ్ఎం సంపత్ ఉన్నారు.

'క్యామ' నామినేషన్‌కు తరలిన నాయకులు



జనగామ: బీఆర్‌ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం నామినేషన్‌ను పురస్కరించుకుని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యతో కలిసి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం భువనగిరికి తరలి వెళ్లారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీగా క్యామ మల్లేశం గెలుపు ఖాయమన్నారు. ఐదు నెలల కాంగ్రెస్ పాలనలపై ప్రజలు గుర్రుగా ఉన్నారన్నారు. కేసీఆర్ సంక్షేమం పాలనలోనే ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేరక పోవడంతో ప్రజలు తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు.

'కాషాయ జెండా ఎగరడం ఖాయం'

బచ్చన్నపేట: పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ జనగామ అసెంబ్లీ కన్వీనర్ బక్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేడు (మంగళవారం) భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. మిన్నాల పురం జలేందర్, మహేష్, కనుకయ్య, రాజు, సీతారాములు, భాస్కర్ పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యం కావాలి

నర్మెట: ఎంపీ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు అన్నారు. అమ్మాపురంలో సోమవారం 139, 140 బూత్‌ల అధ్యక్షులుగా గంగం గాల్‌రెడ్డి, కుంటి మోహన్‌లను ఎన్నుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు.

వైభవంగా ప్రతిష్ఠాపన పూజలు



స్టేషన్‌ఘన్‌పూర్: విగ్రహ ప్రతిష్ఠాపన పూజలో ముదిరాజ్‌లు



తరిగొప్పుల: విగ్రహాలకు జలాభిషేకం చేస్తున్న మహిళలు



జఫర్‌గఢ్: ధ్వజస్తంభానికి జలాభిషేకం చేస్తున్న మహిళలు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ముదిరాజ్‌ల కులదైవమైన పెద్దమ్మతల్లి, గ్రామదేవత ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. పెద్దమ్మతల్లి–ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ చైర్మన్ పిట్టల శ్రీనివాస్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో పురోహితులు, వేదపండితులు మంత్రోచ్ఛరణల మధ్య దేవాతల విగ్రహాల ప్రతిష్ఠాపన పూజలు మొదటి రోజున శాస్త్రోక్తంగా చేపట్టారు. ఉదయం పలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ మూడురోజుల పాటు ఈనెల 25వ తేదీ వరకు పెద్దమ్మతల్లి, ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామంలో పెద్దమ్మతల్లి అమ్మవారి దేవాలయం నిర్మాణం పూర్తి చేసి ఎంతో వైభవోపేతంగా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. గ్రామ పెద్దలు, కులపెద్దలు, గ్రామస్తుల సహకారంతో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోయుక్తంగా కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ముదిరాజ్ కులస్తులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ వైస్ చైర్మన్ లింగనబోయిన వెంకటేశ్వర్లు, కార్యదర్శి అన్నెపు యాకయ్య, మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మునిగెల రమేష్, గ్రామ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు అన్నెపు రమేష్, ఉపాధ్యక్షుడు వీరస్వామి, కార్యదర్శి పిట్టల నరేందర్, కమిటీ డైరెక్టర్లు తొడెంగల ఐలయ్య, లింగనబోయిన రవి, అన్నెపు రాములు, పిట్టల నాగరాజు, లింగనబోయిన ఎల్లయ్య, సోమయ్య, నాగయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



చిల్పూరు: ఆలయంలో గౌడ సంఘం నాయకులు

ఘనంగా ధ్వజస్తంభ జలాభిషేకం

జఫర్‌గఢ్: మండల కేంద్రమైన జఫర్‌గఢ్‌లో ఉమా నీలకంఠ పరమేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా భక్తి శ్రద్ధలతో జలాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోశ్చరణలతో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేడుకల్లో ఆలయాల కమిటీ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, గౌరవ అధ్యక్షులు అన్నెబోయిన భిక్షపతి, కమిటీ ప్రతినిధులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు. కాగా, 23వ తేదీన రుద్రాభిషేకం, ధాన్యాధివాసం, పుష్పాధివాసం, మంత్రపుష్పంతో పాటు తీర్థప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి శేషశర్మ తెలిపారు.

ప్రారంభమైన ఉత్సవాలు

తరిగొప్పుల: మండలకేంద్రంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠ, దుర్గామాత అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేదపండితులు గణపతి, చండీ హోమం నిర్వహించారు. బొడ్రాయి, నాభీశిల, శీతలాదేవి విగ్రహాలను ఊరేగించారు.కాగా మహిళా భక్తుల విగ్రహాలకు బిందెలతో జలాభిషేకం నిర్వహించారు.

ఎల్లమ్మ ఆలయంలో పూజలు

చిల్పూరు: మండలంలోని రాజవరం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఎల్లమ్మ ఆలయంలో సోమవారం అర్చకుల వేద మంత్రాల నడుమ పూజలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు బైరగోని రమేష్, ఉపాధ్యక్షుడు రంగు రవి మాట్లాడుతూ దాతలు, గ్రామ ప్రజలు, నాయకుల సహకారంతో ఆలయ నిర్మాణం పూర్తి అయిందని అన్నారు. కార్యక్రయంలో ఆలయ కమిటీ సభ్యులు రంగు రమేష్, బైరగోని ఎల్లయ్య, బుచ్చయ్య, మల్లయ్య, రమేష్, కోటి, రత్నాకర్, సాయి, వేణుగోపాల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగో రోజు 11 నామినేషన్లు



నామినేషన్ వేస్తున్న క్యామ మల్లేష్

సాక్షి, యాదాద్రి : లోక్‌సభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా సోమవారం భువనగిరి నియోజకవర్గానికి 11 మంది అభ్యర్థులు 14 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్, పీపుల్స్ ప్రొటెక్షన్ తరఫున వింద్యాల సదానందరెడ్డి, స్వతంత్ర అభ్యర్థి ఈదుల వీర పాపయ్య రెండు సెట్ల చొప్పున నామినేషన్లు వేశారు. వీరితో పాటు మరికొంతమంది నామినేషన్ వేశారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలు స్వీకరించారు.

ఉదయం ఒక సెట్.. మధ్యాహ్నం మరో సెట్..

బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ సోమవారం రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఉదయం ఒక సెట్, మధ్యాహ్నం రెండో సెట్ వేశారు. శుభఘడియలు ఉన్నాయని 11గంటలలోపు మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, ఎలిమినేటి ఉమామాధవరెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. మధ్యాహ్నం రెండో సెట్‌ను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, భువనగిరి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్యతో కలిసి వచ్చి నామినేషన్ వేశారు.

అకాల వర్షం.. అపార నష్టం



రఘునాథపల్లి: నేల వాలిన మొక్కజొన్న పంటను చూపుతున్న బాధిత రైతు నర్సిరెడ్డి



దేవరుప్పుల: పిడుగుపాటుకు మృతి చెందిన గేదెలు

రఘునాథపల్లి: అకాల వర్షం రైతులను ఇబ్బందులకు గురి చేసింది. ఆదివారం రాత్రి మండలంలోని రామన్నగూడెం శివారులో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో వర్షం పడింది. ఈదురు గాలుల దాటికి మొక్కజొన్న పంట అతలాకుతలమైంది, ఎంతో శ్రమించి పండించిన మొక్కజొన్న పంట నేలవాలి దెబ్బ తినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు మొక్కజొన్న పంటను పరిశీలించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

దేవరుప్పుల మండలంలో..

దేవరుప్పుల: ఆదివారం రాత్రి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఈదురుగాలులు, ఉరుముల మెరుపులతో అకాల వర్షం కురిసింది. మండల కేంద్రంలోని కొత్తకాలనీకి చెందిన తోటకూరి కొమురయ్యకు చెందిన రెండు పాడిగేదెలు పిడుగు పాటుకు మృత్యువాత పడ్డాయి. దీంతో రూ. లక్ష నష్టం వాటిల్లిందని వాపోయాడు. మున్పహాడ్‌లో రైతు దూదిమెట్ల సోమలింగం వరిచేను కోతకు రాగా వర్షంతో నేలవాలింది. బాధిత రైతు కొమురయ్యను పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీరాములు తదితరులు పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. దేవరుప్పుల మండలంలో అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వ పరంగా సత్వర చర్యలు తీసుకోవాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్‌బాషాతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఫోన్‌లో అన్నారు.

అంగన్‌వాడీ సేవలు వినియోగించుకోవాలి

జఫర్‌గఢ్: అంగన్‌వాడీ సేవలను తల్లులు వినియోగించుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టి.అనిత అన్నారు. మండలంలోని రేగడితండా గ్రామ శివారు కేజీతండా, హిమ్మత్‌నగర్ గ్రామ శివారు గువ్వలగూడెం అంగన్‌వాడీ కేంద్రాల్లో స్కూల్ డేను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, వీనరాణి, జరీనాబేగం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంగన్‌వాడీ స్కూల్ డే

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని నమిలిగొండ గ్రామంలో 1వ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ బి.రజిత ఆధ్వర్యంలో సోమవారం అంగన్‌వాడీ స్కూల్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దివ్య మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి జేసుమణి, అంగన్‌వాడీ టీచర్ బి.రజిత, ఏఎన్ఎం సునీత, వీఓఏ నర్మద, ఆశ కార్యకర్త రాజమణి, తల్లులు, అంగన్‌వాడీ పిల్లలు పాల్గొన్నారు.

దేవరుప్పుల: పెద్దమడూరు, ధర్మగడ్డతండా, ధరావత్‌తండా ప్రాథమిక పాఠశాల ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో స్కూల్‌డే నిర్వహించి చిన్నారులకు ప్రాథమిక విద్య కోసం వెళ్లేందుకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్ఎంలు జలజ, వరప్రసాద్,మాచర్ల ప్రభాకర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభకు తరలి రావాలి

పాలకుర్తి టౌన్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ఈ నెల 24న మడికొండలో నిర్వహించే సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ కోరారు. సోమవారం మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ల ఆదినారాయణ, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్, గోనె మహేందర్ రెడ్డి, ఎం.డీ సలీం, మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, మొగులూరి యాకయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ వైపే ప్రజలు



చిల్పూరు: మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

చిల్పూరు: ప్రజలంతా బీఆర్‌ఎస్ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని లింగంపల్లి గ్రామంలో సోమవారం పార్టీ మండల కోఆర్డినేటర్ జనగామ యాదగిరి అధ్యక్షతన ముఖ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రచ్చ రవీందర్, సందోజు రవీందచ్రారి, మాటూరి శ్రీనివాస్, లొడెం రవీందర్, బత్తుల రాజన్‌బాబు, ఎలిశాల తిరుపతి, మంతెన రాజు, గాలి ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కే టైలర్ల మద్దతు

బచ్చన్నపేట: బీఆర్‌ఎస్ పార్టీకే టైలర్లు మద్దతు అని టైలర్స్ అసోసియేషన రాష్ట్ర చైర్మన్ గాలి తిరుపతి తెలిపారు. సోమవారం బీఆర్‌ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను కలిసి తమ మద్దతు ప్రకటించారు. నాయకులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి



కొడకండ్ల: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కొడకండ్ల: అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని తక్షణం ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని బీజేపీ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ దుబ్బ రాజశేఖర్‌గౌడ్ కోరారు. ఈ మేరకు సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ అంజయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉపేందర్, నాయకులు కన్నయ్య, శ్రీనివాస్‌గౌడ్, అంజనేయులు, ఉమేష్, మల్లేష్, పరమేశ్వర్, అజయ్, వెంకన్న, రాయుడు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి: ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా, మండల నాయకులు కోరారు. సోమవారం వర్షానికి తడిసిన ధాన్యాన్ని వారు పరిశీలించి మాట్లాడారు. నాయకులు మాచర్ల సారయ్య, చిట్యాల సోమన్న, సోమ సత్యం, ముస్కు ఇంద్రారెడ్డి, సోమన్న, సతీష్, సీతమ్మ, శ్రీలత ఉన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు పనిచేయాలి



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న వెంకన్న



చిల్పూరు: మాట్లాడుతున్న శ్రీధర్‌రావు

స్టేషన్‌ఘన్‌పూర్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వరంగల్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పార్టీ రాష్ట్ర నాయకుడు బెలిదె వెంకన్న అన్నారు. మండలంలోని ఛాగల్లు, కొత్తపల్లి, రాఘవాపూర్, మీదికొండ, తాటికొండ గ్రామాల్లో పార్టీ బూత్‌స్థాయి సమన్వయ కమిటీల సమావేశాలను సోమవారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో ముఖ్య అతిథిగా వెంకన్న హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా పాత, కొత్త బేధం లేకుండా అందరూ సమన్వయంతో పనిచేయాలని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. నాయకులు ఇనుగాల వెంకటేశ్వర్‌రెడ్డి, దూదిపాల నరేందర్‌రెడ్డి, పోగుల సారంగపాణి, చేపూరి వినోద్, రాపోలు మధుసూధన్‌రెడ్డి, బూర్ల శంకర్, నాగరబోయిన శ్రీరాములు పాల్గొన్నారు.

చిల్పూరు: కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు పనిచేయాలని చిల్పూరు ఆలయ శాశ్వత దాత, పార్టీ జిల్లా నాయకుడు పొట్లపల్లి శ్రీధర్‌రావు అన్నారు. మండలంలోని పల్లగుట్ట గ్రామంలో టీపీసీసీ కార్యదర్శి సింగపురం ఇందిర, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్ అధ్యక్షతన క్లస్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. పాశం సురేష్, మామిడాల లింగారెడ్డి, చిర్ర నాగరాజు, ఎడవెల్లి మల్లారెడ్డి, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, తాటి సునీల్, సుదాకర్, దార రాజు పాల్గొన్నారు.

కావ్య భారీ మెజార్టీతో గెలుపే లక్ష్యం

రఘునాథపల్లి: వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య భారీ మెజార్టీతో గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు అవిశ్రాంతిగా కృషి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె రమేష్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో మండలంలోనిపలు గ్రామాల్లో పార్టీ నాయకులతో అయా గ్రామాల్లోని కార్యకర్తలతో సమావేశమై బూత్ కమిటీలు వేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడారు. జెడ్పీటీసీ అజయ్, రాంబాబు, లింగాజీ, మేకల నరేందర్ పాల్గొన్నారు.

సృజనాత్మక విద్యకు సంసిద్ధం కావాలి



మాట్లాడుతున్న దిలీప్‌కుమార్

దేవరుప్పుల: వేసవి సెలవుల్లో తమదైన కార్యక్రమాలతోపాటు సృజనాత్మక విద్య కోసం విద్యార్థులు సంసిద్ధం కావాలని ఫాదర్ దిలీప్‌కుమార్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో పాఠశాల ముగింపు(కన్‌క్లూడింగ్ డే) సమావేశానికి కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు. పోటీతత్వ విద్యావిధానాలను అధిగమించేందుకు తమలో సామర్థ్యం పెంచుకునేలా స్వయం కృషితో పాటుపడాలన్నారు. అనంతరం కన్‌క్లూడింగ్ డే కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు ఖాజా, మదన్‌మోహన్, మహేష్, కృష్ణ, అనిత, మాధవి, విజయలక్ష్మీ, ఉషా, సరిత పాల్గొన్నారు.

ఆదర్శంగా నిలిచిన పూర్వవిద్యార్థులు



కొడకండ్ల: పూర్వవిద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం

కొడకండ్ల: తాము చదువుకున్న పాఠశాలకు తమవంతుగా చేయూతనివ్వాలని సంకల్పించిన కొడకండ్ల ఉన్నత పాఠశాలకు చెందిన 1997–98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కార్యాచరణ చేసి ఆదర్శంగా నిలిచారు. గత జనవరిలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఇచ్చినహామీ ప్రకారం పాఠశాలకు ఆర్చితో కూడిన గేటు, చెట్ల చుట్టు దిమ్మలు, గోడలకు పెయింటింగ్‌లు వేయించి రూ.1.30 లక్షలతో సుందరంగా తీర్చిదిద్దించారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో కూడా విద్యార్థుల సౌకర్యార్థం రూ.16 వేలతో వాటర్‌ట్యాంక్‌ను నిర్మించారు. ఆదర్శంగా నిల్చిన పూర్వ విద్యార్థులను సోమవారం హెచ్ఎం గ్రేస్‌కేజీయారాణి, ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు.

బాల్యస్నేహితుల సాయం

దేవరుప్పుల: ఒకే బడిలో చదువుకున్న సహచరిణి కొన్నాళ్ల కిందట మృతి చెందగా ఆమె కూతురు వివాహానికి మండల కేంద్రంలోని హైస్కూల్ 1990–91 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు రూ.29 వేల ఆర్థిక సాయం అందించారు. ఆదివారం రాత్రి కడవెండికి చెందిన మృతురాలు మహబూబీ కూతురు బాబూ పెళ్లికి సాయమందించడంతో పలువురు అభినందనలు తెలిపారు.

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి



మాట్లాడుతున్న ఎంపీపీ జ్యోతి

కొడకండ్ల: వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు చూడాలని ఎంపీపీ జ్యోతి కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్‌లు లేనందున ప్రత్యేక అధికారులు తాగునీటితో పాటు సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో సమావేశాన్ని ముగించారు. ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, తహసీల్దార్ అంజయ్య, ఎంపీడీఓ నాగశేషాద్రిసూరి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆహ్వాన పత్రిక అందజేత

జనగామ రూరల్: పట్టణంలో నేడు(మంగళవారం) నిర్వహించనున్న హనుమాన్ విజయయాత్రకు హాజరుకావాలని బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు వై.చంద్రరుషికి సోమవారం వీహెచ్‌పీ అధ్యక్షుడు మంచాల రవీందర్ ఆహ్వాన పత్రికను అందజేశారు. కోటశంకర్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

పరామర్శ

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లికి చెందిన వ్యాపారవేత్త పార్శి కమల్‌కుమార్‌గుప్తా కుమారుడు గౌతమ్‌కుమార్(19) అమెరికాలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలుసుకున్న స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సోమవారం పరామర్శించారు. కాజీపేట వడ్డేపల్లిలోని కమల్‌కుమార్ నివాసంలో అతడిని పరామర్శించి ఓదార్చారు. గౌతమ్‌కుమార్ మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. మాజీ సర్పంచ్ సురేష్‌కుమార్, మహేందర్‌రెడ్డి, బాలరాజు, కుమార్, ఎస్.జగన్, రమేష్ తదితరులున్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల: కొడకండ్ల ఎంపీటీసీ కుందూరు విజయలక్ష్మి–అమరేందర్‌రెడ్డి దంపతులను సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్‌తో పాటు నాయకులు పరామర్శించారు. అమరేందర్ రెడ్డి తల్లి పూలదేవి మృతి చెందగా కాంగ్రెస్ నా యకులు బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి, పూలదేవి మృతదేహానికి నివాళులర్పించారు.

బార్‌లో గలాటా..

జనగామ: జిల్లా కేంద్రం నర్మెట రూట్‌లోని ఓ బార్‌లో ఆదివారం రాత్రి కస్టమర్లు, నిర్వాహకుల మధ్య జరిగిన గొడవ తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. బార్ సిబ్బందిని దూషించారనే ఆరోపణలతో వారు ఎదురు దాడికి దిగినట్లు సమాచారం. కస్టమర్లతో ఎలా మాట్లాడనే విషయం తెలియదా అంటూ ప్రశ్నించడంతో ఇరువురి మధ్య అరగంట పాటు ముష్టి యుద్ధం జరిగింది. అక్కడే ఉన్న పలువురు జోక్యం చేసుకుని ఇద్దరికి నచ్చ జెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

దాహార్తి తీర్చడానికే చలివేంద్రాలు

బచ్చన్నపేట: ప్రజల దాహార్తిని తీర్చడానికే చలివేంద్రాల ఏర్పాటు అని మండల పశువైద్యాధికారి గుర్రం రామారావు అన్నారు. మండలంలోని పడమటికేశ్వాపూర్, సాల్వాపూర్, మన్‌సాన్‌పలిలో జీపీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాలను ఆయన సోమవారం ప్రారంభించారు.

కొనుగోలు కేంద్రాల సందర్శన

జఫర్‌గఢ్: మండలంలోని హిమ్మత్‌నగర్, తమ్మడపల్లి (జి), ఓబులాపూర్, తీగారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ ఆంజనేయులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కడ ధాన్యం తడవ లేదన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ అనిల్‌బాబుతో పాటు మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఇరుముడితో కొండగట్టుకు మాలధారులు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని మహాదేవస్వామి ఆలయంలో సోమవారం హనుమాన్ మాలధారులు వేదపండితులు పిండిపోలు శ్రీనివాస్‌శర్మ వేద మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు చేసి ఇరుముడి కట్టుకున్నారు. ఇరుముడి ధరించిన స్వాములు రామ భజనలతో కొండగట్టుకు బయలుదేరారు. వీధుల గుండా వెళ్తున్న స్వాముల కాళ్లకు మహిళలు నీళ్లు పోసి మొక్కుకున్నారు. హనుమాన్ దీక్షదారులు కందుల అనిల్‌కుమార్, కొన్నె సతీష్, కోళ్ల సందీప్, పేర్నె అనిల్, ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, ఎంపీటీసీ పేర్ని ఉషారవి పాల్గొన్నారు.

ఓరుగల్లుకు తరలిన గులాబీ శ్రేణులు

దేవరుప్పుల/కొడకండ్ల: వరంగల్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్ నామినేషన్ పురస్కరించుకొని దేవరుప్పుల, కొడకండ్ల మండలవ్యాప్తంగా బీఆర్‌ఎస్ శ్రేణులు సోమవారం అధిక సంఖ్యలో తరిలి వెళ్లాయి. నాయకులు తదితరులు ఉన్నారు.

రాజకీయ ఉనికి కోసం బీజేపీ పాట్లు

దేవరుప్పుల: ఓరుగల్లులో రాజకీయ ఉనికి కోసం బీజేపీ పాట్లు పడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేళ్ల నుంచి బీజేపీ ప్రభుత్వం రాజకీయ ఆదిపత్యం కోసం కుల, మతాల పేరిట విధ్వంసాలు సృష్టిస్తుందన్నారు.